‘గీత గోవిందం’ ను గుర్తుచేస్తున్న

‘ఫ్యామిలీ స్టార్’ ట్రైలర్!




4లో.

RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

KKR NEWS

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103

సంపుటి - 1 సంచిక - 182 శనివారం 30 మార్చి 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# తెలంగాణలో 18 జిల్లాలు రద్దు?

- లోక్‌సభ నియోజకవర్గాల వారీగా 17 జిల్లాలను ఏర్పాటు చేస్తే సరిపోతుంది అన్న భావనలో ప్రభుత్వం
- పునర్విభజనపై కమిటీ వేసి కొన్ని జిల్లాలు రద్దు చేస్తామని ప్రకటించారు
- ఇప్పటికే కొత్త జిల్లాలు ఏర్పడి 8 ఏళ్లు కావస్తోంది. కొత్త జిల్లాలు కుదురుకుంటున్నాయి. కలెక్టరేట్ల నిర్మాణం పూర్తయింది.
- కుదింపు వార్త తెలంగాణ ప్రజలను ఆందోళనకు, అయోమయానికి గురిచేస్తోంది
- రద్దు చేయబోయే జిల్లాల్లో వ్యవసాయ భూముల ధరలు పడిపోయి రైతులకు తీవ్ర నష్టం రియల్ ఎస్టేట్ కూడా ఢమాల్




హైదరాబాద్ మార్చి29(జర్నలిస్ట్ వార్త):

తెలంగాణలో జిల్లాల పునర్విభజన అంశం మరోమారు తెరపైకి వచ్చింది. ఇప్పుడున్న 33 జిల్లాలను కుదించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా 17 జిల్లాలను ఏర్పాటు చేస్తే సరిపోతుంది అన్న భావనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాల పునర్విభజనపై అధికారం చేపట్టిన కొత్తలోనే సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. ఓ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం వెల్లడించారు. జిల్లాలను అసంబద్ధంగా విభజించారని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. పునర్విభజనపై కమిటీ వేసి కొన్ని -మిగతా3లో



## కేజ్రీవాల్‌కు సంఘీభావం తెలపండి

- ‘సీఎం కేజ్రీవాల్‌ను ఎంత ప్రేమిస్తున్నారో మాకు వాట్సాప్ ద్వారా పంపించండి
- మీ సంఘీభావ సందేశం సీఎం కేజ్రీవాల్ వరకు చేరుతుంది
- మీరంతా ఆయన త్వరగా బయటకు రావాలని ఆశీర్వదించండి’ అని సునీతా కేజ్రీవాల్ ఓ వీడియోను విడుదల

2లో.



# ఆర్థిక పరిస్థితి బాలేదు.. కొంచెం టైం పట్టుద్ది

- కిషన్ రెడ్డి పుణ్యమా అని కాంగ్రెస్‌కు మంచి జరిగింది
- పార్టీ ఎవరికి టికెట్ ఇస్తే వాళ్ల గెలుపు కోసం పనిచేస్తాం
- ఒక్క తెలంగాణ కోసం తప్ప తాను ఎప్పుడూ పార్టీని వ్యతిరేకించలేదు
- కేసీఆర్ ఆయన చేసిన పాపాలే ఇప్పుడు ఆయన్ను చుట్టుకున్నాయి
- ‘మేము గేట్లు తెరుచుడు కాదు... గేట్లు తెరవకముందే కాంగ్రెస్‌లోకి తోసుకుని వస్తున్నారు
- మా గేట్లు పలగొట్టి పార్టీలో జాయిన్ అవుతున్నారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ మార్చి29(జర్నలిస్ట్ వార్త):

కాంగ్రెస్ పార్టీ ఎవరికి టికెట్ ఇస్తే వాళ్ల గెలుపు కోసం పనిచేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఒక్క తెలంగాణ కోసం తప్ప తాను ఎప్పుడూ పార్టీని వ్యతిరేకించలేదని పేర్కొన్నారు. తన నియోజకవర్గం, తన శాఖ తప్ప వేరే పట్టించుకోవడం లేదని అన్నారు. కేసీఆర్ ఆయన చేసిన పాపాలే ఇప్పుడు ఆయన్ను చుట్టుకున్నాయని విమర్శించారు. యాదగిరగుట్ట పేరును యాదాద్రిగా మార్చడమే కేసీఆర్ చేసిన మొదటి తప్పని అన్నారు. కేసీఆర్ చేసిన పాపాల వల్ల నేడు రాష్ట్రానికి కరువు వచ్చిందన్నారు. దేవుడి పేరు పెట్టి కాళేశ్వరం -మిగతా3లో

# కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా వాళ్లను మళ్లీ పార్టీలో చేర్చుకోం

- రాజకీయాల్లో అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదు
- కానీ అధికారం పోగానే, తమ ప్రయోజనాల కోసం పార్టీ వదిలి ఇతర పార్టీలో చేరుతున్నారు
- ‘అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 4 స్థానాల్లో గెలిచాం
- ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు అని పెద్దలు చెబుతారు
- మంత్రిని చేశాం.. ఇక లొల్లి పెట్టడు అనుకున్నాం.



మార్చి 29 జర్నలిస్ట్ జర్నీ న్యూస్

లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న కీలక సమయంలో పార్టీ వీడుతున్న నేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కష్టకాలంలో బీఆర్ఎస్ వీడుతున్న వాళ్లు తిరిగొచ్చి కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా మళ్లీ పార్టీలోకి రానివ్వమని తేల్చి చెప్పారు. రాజకీయాల్లో అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని అన్నారు. కానీ అధికారం పోగానే, తమ ప్రయోజనాల కోసం పార్టీ వదిలి ఇతర పార్టీలో చేరుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు బీఆర్ఎస్‌ను వదిలి వెళు తున్న వారు మళ్లీ పార్టీలో చేరుతామని కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా పార్టీలోకి రానివ్వమని -మిగతా3లో

## ముఖ్తార్ అన్సారీపై విష ప్రయోగం?

జైల్లో ఆహారంలో 40 రోజులుగా..

2 లో

# భవిష్యత్తు అంతా ఏఐ మయం..

- పీఎంతో గేట్స్ ఆసక్తికర చర్చ
- జీ20 నిర్వహణతో ప్రపంచ గుర్తింపు
- అందరికీ అందుబాటులో టెక్నాలజీ
- నమో దీదీతో మహిళాసాధికారత
- వాతావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నామన్న మోదీ

2 లో





# చర్లపల్లిలో చిప్పకూడు తినాల్సిందే

## కేటీఆర్‌కు రేవంత్ వార్నింగ్..

- వంద రోజులపాటు పూర్తిగా అభివృద్ధిపైనే దృష్టి
- వందరోజుల పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు
- తాము అమలు చేసిన పథకాలకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయి
- కేటీఆర్ అలా మాట్లాడితే ఏమవుతుంది... చర్లపల్లి జైలులో చిప్పకూడు తింటాడు
- ఫోన్లు కొంతమందివి విన్నాం... వింటే ఏమవుతుందని కేటీఆర్ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం

హైదరాబాద్ మార్చి29(జర్నలిస్ట్ వార్త):

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వాల్మీకి బోయలతో సమావేశమైన ఆయన రాజకీయాంశాలతో పాటు.. ఫోన్ ట్యాపింగ్‌పై స్పందించారు. కొంతమంది ఫోన్‌లు విన్నామని కేటీఆర్ అంటున్నారని, అలా చేసి ఉంటే చర్లపల్లి జైలులో చిప్పకూడు తినాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలోనే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని.. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫిర్యాదు చేసినా అధికారులు ఎవరూ పట్టించు కోలేదన్నారు. పౌర పాట్లు చేయ్యొద్దని గతంలో చెప్పినా అధికారులు వినిపించుకోకుండా ఫోన్ ట్యాపింగ్ చేశారన్నారు. తప్పులు చేసినందుకే కొందరు అధికారులు జైలుకు వెళ్లారన్నారు. కేటీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారని, ఇప్పటి కైనా అహంకారం తగ్గించుకోవాలన్నారు. కుటుంబ సభ్యుల ఫోన్ కాల్స్‌ను ట్యాప్ చేయాల్సిన అవసరం ఏమిటన్నారు. ఎవరైనా ఇతర కుటుంబ సభ్యుల కాల్స్ వింటారా అని రేవంత్ ప్రశ్నించారు. భార్య, భర్తల మధ్య ఫోన్లు వినే దుర్మార్గానికి గత ప్రభుత్వం పాల్పడిందన్నారు. కొంతమంది ఫోన్లు విన్నామని -మిగతా3లో



# కాంగ్రెస్‌లోకి కడియం?

- వరంగల్ ఎంపీ అభ్యర్థిపై ట్విస్ట్
- మరో సీనియర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరిక దాదాపు ఖరారు
- కాంగ్రెస్‌లోకి ఆహ్వానించేందుకు శుక్రవారం కడియం ఇంటికి వెళ్లిన కాంగ్రెస్ నేతల బృందం
- నేను కాంగ్రెస్‌లో ఇంకా చేరలేదు
- నేను బీఆర్ఎస్ పార్టీ వీడడానికి చాలా కారణాలు ఉన్నాయి
- వరంగల్ ఎంపీ అభ్యర్థి ఎవరనేది కూడా ఇంకా డిసైడ్ కాలేదు
- అనుచరులు, అభిమానులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటా
- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హైదరాబాద్ మార్చి29(జర్నలిస్ట్ వార్త):

తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలోకి చేరడానికి బీఆర్ఎస్ సీనియర్ నేత కే.కేశవరావు నిర్ణయించుకున్నారు. అదే సమయంలో మరో సీనియర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరిక దాదాపు ఖరారైంది. కాంగ్రెస్‌లోకి ఆహ్వానించేందుకు కాంగ్రెస్ నేతల బృందం శుక్రవారం ఉదయం కడియం ఇంటికి వెళ్లింది. ఆ బృందంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీతో పాటు మల్లు రవి, సంపత్ కుమార్, రోహిన్ రెడ్డి -మిగతా3లో

# మర్డర్ మిస్టరీని ఛేదించిన పోలీసులు



సెల్ఫీ వల్ల చాలామంది మనుషుల ప్రాణాలు బలైన సంఘటనలు అనేకం చూశాం. కానీ ఒక సెల్ఫీ వీడియో నిందితుడిని పట్టిచ్చిన వైనం వైరల్‌గా మారింది. ఓ రైలు ప్రయాణికుడి సెల్ఫీ వీడియో మరో ప్రయాణికుడి మరణం వెనకున్ మిస్టరీ ఛేదించిన ఘటన మహారాష్ట్రలోని కళ్యాణ్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది.

వివరాలిలా ఉన్నాయి:

బ్యాంకు ఉద్యోగి ప్రభాస్ భాంగే హెూలీ వేడుకలకు ఇంటికెళ్లి అనంతరం తిరిగి పూణే వెళ్లేందుకు ఈ నెల 24న సిద్దేశ్వర్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరాడు. కానీ అనూహ్యంగా అతని మృతదేహం విఠల్‌వాడి రైల్వే స్టేషన్‌లో పట్టాలపై దర్శనమిచ్చింది. అయితే జారి పడి దుర్మరణం పాలై ఉంటాడని పోలీసులు తొలుత భావించారు. అయితే ఇక్కడే అసలు కథ వెలుగులోకిచ్చింది. రైలు విఠల్‌వాడి స్టేషన్ వద్దకు వచ్చేసరికి ప్రభాస్ భాంగే బయట రైలు డోరు దగ్గర నిలబడి ఉన్నాడు. ఇదే అదనుగా భావించిన సెల్‌ఫోన్ దొంగ ఆకాశ్ జాదవ్ హఠాత్తుగా అతని ఫోన్ లాక్కున్నాడు. అతని మొబైల్ ఫోన్‌ను లాక్కోవడానికి ప్రయత్నించినపుడు అదుపు తప్పి పట్టాలపై పోయాడు. అయితే ఈ మొత్తం ఉదంతం మరో రైలు ప్రయాణికుడు జాహిద్ జైదీ సెల్ఫీ వీడియోలో రికార్డు అయింది. జాహిద్ ఫోన్ కొట్టేసేందుకు కూడా ఆకాశ్ జాదవ్ ప్రయత్నించాడు కానీ సాధ్యం కాలేదు. అది వీడియోలో రికార్డు అయింది.దీనిపై అతను ఈ వీడియో సోషల్ మీడియాలో పోస్ట్ చేసి దీనిపై విచారించాల్సిందిగా పోలీసులను కోరాడు.ఇది వైరల్ కావడంతో రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. అనుమానితుడిగా ఆకాశ్ జాదవ్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. నిందితుడు కూడా నిజం అంగీకరించినట్టు పోలీసులు తెలిపారు. అతడి నుంచి ప్రభాస్ ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నామని రైల్వే పోలీసు అధికారి పండరీనాథ్ కాండే వెల్లడించారు.

## ఇండియా కూటమి: బిహార్‌లో కాంగ్రెస్ పోటీ చేసే సీట్లు ఇవే..



**పాట్నా:** లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లో ఇండియా కూటమి సీట్ షేరింగ్ ఫైనల్ అయింది. పొత్తులో భాగంగా లాలూ ప్రసాద్ యాదవ్‌కు చెందిన ఆర్జేడీ పార్టీ 26 సీట్లలో, కాంగ్రెస్ 9 సీట్లలో వామపక్షాలు 5 సీట్లలో పోటీ చేయనున్నాయి. ఈ విషయాన్ని కూటమి పార్టీలు శుక్రవారం(మార్చ్ 29) వెల్లడించాయి. బీహార్‌లో మొత్తం 40 సీట్లకు గాను ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్ జరగనుండగా జూన్ 1న ఏడవ విడత పోలింగ్ జరగనుంది. ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయి. అటు ఎన్డీఏ కూటమిలో బీజేపీ 17 సీట్లు, జేడీయూ 16, జితన్ రామ్ మాంజీ పార్టీ హెచ్ఏఎమ్ ఒక సీటు, ఆర్ఎల్ఎస్పీ ఒక సీటు, చిరాగ్ పాశ్వాన్ లోక్‌జనశక్తి పార్టీ 5 సీట్లలో పోటీ చేయనున్నాయి. కాగా, 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లో బీజేపీకి 24.1 శాతం ఓట్లు రాగా జేడీయూకు 22.3 శాతం ఓట్లు పోలయ్యాయి. 7.9 శాతం ఓట్లతో కాంగ్రెస్ కేవలం ఒకే ఒక సీటు గెలుచుకోగలిగింది. అయినా ఈసారి ఎన్నికల్లో పొత్తులో భాగంగా కాంగ్రెస్‌కు ఆర్జేడీ 9 సీట్లు ఇవ్వడం విశేషం.

# భవిష్యత్తు అంతా ఏఐ మయం..



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), వాతావరణ మార్పులు, మహిళా సాధికారత..వంటి క్లిష్టమైన అంశాలపై ప్రధాని నరేంద్ర మోదీతో మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ చర్చించారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న సాంకేతికతలో మార్పులు, సుస్థిరత, సామాజిక సాధికారత వంటి అంశాలపై ఇరువురు తమ అభిప్రాయాలను పంచుకున్నా రు. ఈ చర్చలో భాగంగా ఏఐ ఆవిష్కరణలో దేశం అందిస్తున్న సేవలను బిల్ గేట్స్ ప్రశంసించారు. కృత్రిమమేధ వాడకం పెరుగుతున్న నేపథ్యంలో దాదాపు ప్రపంచంలో ఘణనీయమైన మార్పులు చోటుచేసుకోబోతున్నట్లు ఇరువురు మాట్లాడుకున్నారు. ఇండియాఏఐ మిషన్‌ను ప్రోత్సహించేందుకు బడ్జెట్‌ను కేటాయించడంపట్ల మోదీ దూరదృష్టిని గేట్స్ ప్రశంసించారు. ఈ మిషన్‌లో భాగంగా కొత్త ఆవిష్కరణలతోపాటు, సమగ్ర అభివృద్ధి సాధ్యపడుతుందని పీఎం మోదీ చెప్పారు. డ్రోన్ పైలటింగ్ నైపుణ్యాలతో మహిళలను సన్నద్ధం చేయడం ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యంతోపాటు, గ్రామీణాభివృద్ధిని పెంపొందించే దిశగా కృషి చేస్తున్నట్లు మోదీ తెలిపారు. అందులో భాగంగానే 'నమో డ్రోన్ దీదీ' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అందులో వినియోగిస్తున్న ఏఐ టెక్నాలజీ మరింత అభివృద్ధి చేయాలని మోదీ సూచించారు. 2021లో జరిగిన కాప్26 శిఖరాగ్ర సమావేశంలో ప్రకటించిన 'పంచామృతం' ప్రతిజ్ఞకు భారత్ కట్టుబడి ఉందన్నారు. వాతావరణ పరిరక్షణకు నిబద్ధతతో పనిచేస్తున్నట్లు చెప్పారు. అందుకు ప్రతీకగా రీసైకిల్ చేసిన పదార్థాలతో తయారు చేసిన జాకెట్‌ను మోదీ ధరించినట్లు చెప్పారు.

**చర్చలోని ముఖ్యాంశాలు..**

జీ20 శిఖరాగ్ర సమావేశానికి ముందు విస్తృతమైన చర్చలు చేశామని, అందులోని లక్ష్యాలను చేరే దిశగా చాలా మార్పులు తీసుకురాబోతున్నట్లు మోదీ చెప్పారు. ప్రపంచ ప్రతిష్టాత్మక జీ20 సమావేశాన్ని భారతదేశం నిర్వహించడం అద్భుతంగా ఉందని గేట్స్ చెప్పారు. డిజిటల్ ఆవిష్కరణలతో ఇక్కడి అభివృద్ధిని ఇతర దేశాలకు చేరవేయడంలో కృషిచేస్తామని గేట్స్ అన్నారు. 2023 జీ20 సమ్మిట్ సమయంలో ఏఐ ఎలా ఉపయోగపడిందో చర్చించారు. కాశీ తమిళ సంగమం కార్యక్రమంలో ఏఐ సాయంతో తన హిందీ ప్రసంగం తమిళంలోకి ఎలా అనువదించబడిందో మోదీ గుర్తు చేసుకున్నారు. నమో యాప్‌లో ఏఐని ఉపయోగిస్తున్నట్లు పీఎం గేట్స్‌తో చెప్పారు. చారిత్రాత్మకంగా మొదటి, రెండో పారిశ్రామిక విప్లవాల సమయంలో భారత్ వలసరాజ్యంగా ఉందని పీఎం అన్నారు. అయితే ప్రస్తుతం పరిస్థితిలో చాలా మార్పులు వచ్చాయన్నారు. నాలుగో పారిశ్రామిక విప్లవంలో భాగంగా డిజిటలీకరణ ప్రధానపాత్ర పోషిస్తుందని చెప్పారు. అందులో ప్రపంచంలోనే భారత్ ప్రధానపాత్ర పోషిస్తోందన్నారు. దేశంలో కొన్ని ప్రాంతాల్లో అమ్మను 'ఆయ్' అంటారు. బిడ్డ పుట్టగానే శిశువు ముందుగా నేర్చుకునే పదం 'ఆయ్' అని మోదీ అన్నారు. ఆయ్ అనే పదానికి %ాా×%కు దగ్గరిపోలిక ఉందని, భవిష్యత్తులో ఆయ్‌తోపాటు ఏఐ చాలాముఖ్యమని మోదీ సరదాగా చెప్పుకొచ్చారు. దేశంలో 2 లక్షల ఆరోగ్య మందిర్ ఆరోగ్య కేంద్రాలను నిర్మించినట్లు పీఎం చెప్పారు. వాటిని ఆధునిక సాంకేతికత సహాయంతో స్థానికంగా ఉన్న ఉత్తమ ఆసుపత్రులతో అనుసంధానించాలని గేట్స్‌ను మోదీ కోరారు. నమో డ్రోన్ దీదీ పథకం గురించి మాట్లాడారు. ప్రపంచంలో అందరికీ టెక్నాలజీ అందుబాటులో ఉండాలని కోరుకున్నట్లు పీఎం చెప్పారు. అందులో భాగంగానే భారత్‌లో చదువురాని మహిళలకు సైతం సాంకేతికతను పరిచయం చేశామన్నారు. చాలా మంది మహిళలకు సైకిల్ తొక్కడం తెలియదన్నారు. కానీ వారు పైలట్లుగా మారి డ్రోన్‌లను నడుపుతున్నారని వివరించారు.

# ముఖ్తార్ అన్సారీపై విష ప్రయోగం?

# జైల్లో ఆహారంలో 40 రోజులుగా..



**లక్నో:** బాందా జైలు శిక్ష అనుభవిస్తున్న గ్యాంగ్‌స్టర్, ఉత్తరప్రదేశ్ రాజకీయ నాయకుడు ముఖ్తార్ అన్సారీ (63) గురువారం కన్నుమూశారు. అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరిన ఆయనకు చికిత్స అందుతుండగానే.. గుండెపోటుకు గురై చనిపోయినట్లు దుర్గావతి మెడికల్ కాలేజీ ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు. అయితే.. కుటుంబ సభ్యులు మాత్రం అన్సారీ మృతిపై సంచలన ఆరోపణలకు దిగారు. ముఖ్తార్ అన్సారీపై విషప్రయోగం జరిగిందని.. 2005 నుంచి బాందా జైలులో ఉన్న ఆయనపై విషప్రయోగం జరగడం ఇప్పుడు రెండోసారి ఆయన సోదరుడు, ఘాజీపూర్ ఎంపీ అఫ్జల్ అన్సారీ ఆరోపించారు. 'జైలులో అన్సారీకి ఆహారంలో విషం కలిపి ఇచ్చారు. సుమారు 40 రోజుల పాటు ఆహారంలో విషం కలిపారు. మార్చి 19వ తేదీన ఆయన తిన్న ఆహారంలో విషం కలిసింది. అందుకే ఆయన ఆరోగ్యం ఆందోళనకంగా మారి ఆస్పత్రిలో చేరారు' అని అఫ్జల్ అన్సారీ అంటున్నారు. తన తండ్రికి స్లో పాయిజన్ ఇచ్చి చంపేశారంటూ ముఖ్తార్ కుమారుడు ఉమర్ ఆరోపిస్తున్నాడు. ఈ విషయంపై కోర్టును సంప్రదిస్తానని చెప్పారు. ' మా నాన్న(ముఖ్తార్)పై విష ప్రయోగం జరుగుతోందన్న విషయాన్ని మేము గతంలో కూడా చెప్పాం. ఇప్పుడూ కూడా అదే చెబుతు?న్నాం. మార్చి 19న మా నాన్న( ముఖ్తార్)కు రాత్రి భోజనంలో విషం కలిపారు. మేము ఈ విషయంలో కోర్టును సంప్రదిస్తాం. మాకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉంది' అని ఉమర్ తెలిపారు.

బందా జైలులో ఉ?న్న ముఖ్తార్ అన్సారీ ఆరోగ్యం విషయమించటంతో ఆయన్ను మంగళవారం బాందాలోని దుర్గావతి మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నట్లు ఆయనపై విష ప్రయోగం జరిగిందా? అనేదానిపై వైద్యులు స్పందించలేదు. బందా మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో ఇవాళ ముఖ్తార్ అన్సారీ మృతదేహానికి శవపరీక్ష జరగనుంది. ఆపై ఈ ఆరోపణలపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**గ్యాంగ్‌స్టర్ పొలిటీషియన్**

యూపీలోని మౌకు చెందిన అన్సారీపై గ్యాంగ్‌స్టర్ నుంచి రాజకీయ నాయకుడిగా ఎదిగారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అన్సారీ 2005 నుంచి జైలు శిక్ష అనుభవిస్తున్నారు. ఆయనపై మొత్తం 61 కేసులు నమోదయ్యాయి. అందులో 15 హత్య కేసులు ఉన్నాయి. 1980ల్లో గ్యాంగ్ సభ్యుడిగా చేరిన అన్సారీ 1990ల్లో సొంతంగా గ్యాంగ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. మౌ, ఘాజీపూర్, వారణాసి ప్రాంతాల్లో ఈ గ్యాంగ్ దోపిడీలు, కిడ్నాపులకు పాల్పడేది. 2004లో అన్సారీ వద్ద మెషిన్ గన్ బయటపడడంతో పోలీసులు అప్పటి ఉగ్రవాద నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి జైలుకు తరలించారు. భాజపా ఎమ్మెల్యే కృష్ణానంద్ రాయ్ హత్య కేసులో గతేడాది ఏప్రిల్‌లో కోర్టు ఆయనకు 10 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. 1990లో నకిలీ తుపాకీ లైసెన్స్ కలిగి ఉన్నారన్న అభియోగాల నేపథ్యంలో ఈ నెల 13న కోర్టు జీవితఖైదు విధించింది. ఐదుసార్లు మౌ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన ముఖ్తార్ రెండు సార్లు బీఎస్పీ తరఫున ఎన్నికయ్యారు. ఆయన మృతికి ఆ పార్టీ ఎక్స్(ట్విటర్)లో సంతాపం ప్రకటించింది. అన్సారీ మృతితో యూపీ మొత్తంగా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ విధించారు. బాందా, మౌ, ఘాజీపుర్, వారణాసి జిల్లాల్లో అదనపు పోలీసు బలగాలతో పాటు, సెంట్రల్ రిజర్వ్ బలగాలను మోహరించినట్లు యూపీ డీజీపీ ప్రశాంత్ కుమార్ తెలిపారు.

**ముఖ్తార్ అన్సారీ మృతిపై దర్యాప్తు జరగాలి: మాయావతి**

జైలులో ముఖ్తార్ అన్సారీపై మృతిపై ఆయన కుటుంబం వ్యక్తం చేస్తున్న భయాలు, విష ప్రయోగానికి సంబంధించి ఆరోపణలపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరగాలని బీఎస్పీ చీఫ్ మాయావతి అన్నారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదిక స్పందించారు. ' ముఖ్తార్ మృతి దార్యప్తు జరగాలి. మృతికి సంబంధించిన వాస్తవాలు బయటకు రావాలి. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా' అని పేర్కొన్నారు.

## మాజీ సీఎం ఫ్యామిలీ సీట్లు కన్ఫమ్!



లోక్‌సభ ఎన్నికలకు తమ అభ్యర్థులపై వస్తున్న ఊహాగానాలకు ముగింపు పలికిన జేడీఎస్ కర్ణాటకలో మూడు లోక్‌సభ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. మండ్య నుంచి హెచ్‌డీ కుమారస్వామి, కోలారు నుంచి మల్లేష్‌బాబు, హాసన్ నుంచి ప్రజ్వల్ రేవణ్ణల పేర్లు వెల్లడించింది. జేడీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి మండ్య లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగుతున్నారు. ప్రస్తుతం ఆయన చన్నపట్టణ నుంచి రాష్ట్ర అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇటీవలే గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్న కుమారస్వామి పదేళ్ల విరామం తర్వాత జాతీయ రాజకీయాల్లోకి వస్తున్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన చిక్కబల్లాపూర్ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. కాగా ప్రస్తుత ఎంపీ, జేడీఎస్ జాతీయ అధ్యక్షుడు హెచ్‌డీ దేవెగౌడ మనవడు, కుమారస్వామి మేనల్లుడు ప్రజ్వల్ రేవణ్ణవరుసగా రెండవసారి హాసన్ నుండి పార్టీ అభ్యర్థిగా పోటీకి దిగుతున్నారు. ఈయన ఇదే స్థానం నుండి 2019 లోక్‌సభ ఎన్నికలలో అరంగేట్రం చేశారు. కోలార్ నియోజకవర్గం నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా ఎం. మల్లేష్ బాబు నిలిచారు. 2023 ఎన్నికల్లో బంగారుపేట (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి ఎస్ఎన్ నారాయణస్వామి చేతిలో ఓడిపోయారు.

## 'కేజ్రీవాల్‌కు సంఘీభావం తెలపండి'



**న్యూఢిల్లీ:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మనీలాండరింగ్ అభియోగాలపై అరెస్టైన అరవింద్ కేజ్రీవాల్‌కు గురువారం కోర్టు మరో నాలుగు రోజుల ఈడీ కస్టడీ విధించింది. అయితే.. తాజాగా అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ వాట్సాప్ హెల్ప్‌లైన్ నంబర్(8297324624)ను ప్రారంభించారు. లిక్కర్ స్కామ్‌లో అరెస్టైన సీఎం కేజ్రీవాల్‌కు తమ సందేశం తెలియజేయాలనుకునే కార్యకర్తలు, అభిమానుల కోసం ఈ హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని శుక్రవారం తెలిపారు. ఇప్పటికే సీఎం కేజ్రీవాల్ త్వరగా విడుదల కావాలని ప్రార్థనలు చేస్తున్నారని చెప్పారు. అదే విధంగా వందల సంఖ్యలో అభిమానాలు కేజ్రీవాల్ కోసం సందేశాలు పంపుతున్నారని అన్నారు. 'సీఎం కేజ్రీవాల్‌ను ఎంత ప్రేమిస్తున్నారో మాకు వాట్సాప్ ద్వారా పంపించండి. మీ సంఘీభావ సందేశం సీఎం కేజ్రీవాల్ వరకు చేరుతుంది. ఆయన వాటన్నింటిని ప్రేమతో చదువుతారు. మీరు ఆప్ పార్టీకి చెందినవారే కానవసరం లేదు. మీరంతా ఆయన త్వరగా బయటకు రావాలని ఆశీర్వదించండి' అని సునీతా కేజ్రీవాల్ ఓ వీడియోను విడుదల చేశారు. గురువారం వరకు సీఎం కేజ్రీవాల్ ఆరురోజుల కస్టడీ ముగియగా.. రౌస్ అవెన్యూ కోర్టు మరో నాలుగు రోజులు పా?టు ఈడీ కస్టడీకి అప్పగించింది. ఈ సమయంలో కోర్టు ప్రాంగణంలో అరవింద్ కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. తనను రాజకీయ కుట్రలో భాగంగా అరెస్ట్ చేశారన్నారు. వారికి ఢిల్లీ ప్రజలే సమాధానం చెబుతారని చెప్పారు. కోర్టు కస్టడీ పొడగించిన అనంతరం.. 'సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరోగ్యం సరిగా ఉండటం లేదు. మీ సీఎం అక్కడ వేధింపులకు గురవుతున్నారు. ఢిల్లీ ప్రజలు తగిన సమాధానం ఇవ్వాలి'అని సునీతా కేజ్రీవాల్ తెలిపారు. ఇక.. మర్చి 21న అరెస్టైన సీఎం కేజ్రీవాల్ ఈడీ కస్టడీ.. ఏప్రిల్ 1 వరకు కొనసాగనుంది.

## "అన్సారీ మరణంతో మాకు న్యాయం జరిగింది".. బాధిత ఎమ్మెల్యే కుటుంబం



**లక్నో:** గ్యాంగ్‌స్టర్, పొలిటీషియన్ ముఖ్తార్ అన్సారీ మృతితో తమకు న్యాయం జరిగిందని 2005లో అన్సారీ చేతిలో హత్యకు గురైన బీజేపీ ఎమ్మెల్యే కృష్ణానందరాయ్ కుటుంబ సభ్యులు వ్యాఖ్యానించారు. కృష్ణానందరాయ్ కుమారుడు పియూష్ రాయ్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ అన్సారీ మృతితో తమ కుటుంబం సంతోషంగా ఉందని చెప్పారు. బాబా గోరక్‌నాథ్ దయతోనే మాకు న్యాయం జరిగింది. రంజాన్ నెలలోనే అన్సారీకి దేవుడు తగిన శిక్ష విధించాడు. పంజాబ్‌లోని జైళ్లలో ఉండి కూడా అన్సారీ అక్కడి నుంచి నేరాలకు పాల్పడ్డాడు. ఉత్తరప్రదేశ్‌కు వచ్చిన తర్వాత అతడికి తగిన శాస్తి జరిగింది. ప్రతిపక్షాలకు కేవలం రాజకీయాలు కావాలి. ఒక క్రిమినల్‌కు ఆయా పార్టీల నేతలు మద్దతు పలకడం దారుణం'అని పియూష్ రాయ్ వ్యాఖ్యానించారు. అన్సారీ నేరాల వల్ల గాయపడ్డ కుటుంబాలకు ఇప్పుడు న్యాయం జరిగిందని, తాము సంతోషంగా ఉన్నామని ఎమ్మెల్యే కృష్ణానందరాయ్ భార్య అల్కా రాయ్ అన్నారు.

## బీజేపీ రూ.4600 కోట్లు కట్టాలి: కాంగ్రెస్



**ఢిల్లీ:** ఆదాయ పన్ను శాఖ కాంగ్రెస్ పార్టీకి రూ.1700 కోట్ల బకాయి పన్ను కట్టాలని నోటీసులు జారీ చేసింది. తాజా నోటీసులు వెలువడిన తరువాత పార్టీ సీనియర్ నేత 'అజయ్ మాకెన్' పన్ను చట్టాలను బీజేపీ తీవ్రంగా ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్‌ను ఆర్థికంగా కుంగదీయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన.. జైరాం రమేష్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. మేము ఎలాంటి ఉల్లంఘనలకు పాలపడ్డామని అంచనా వేసారో.. అలాంటి అంచనాలతోనే బీజేపీ ఉల్లంఘనలను తాము స్టడీ చేసినట్లు అజయ్ మాకెన్ పేర్కొన్నారు. మా స్టడీలో బీజేపీ సుమారు రూ.4600 కోట్ల కంటే ఎక్కువ కట్టాల్సి ఉందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీకి నోటీసులు జారీ చేసిన సందర్భంగా ఈ వివాదం చెలరేగింది. తమకు వచ్చిన నోటీసు మీద సుప్రీంకోర్టును ఆశ్రయించామని, తదుపరి విచారణ ఏప్రిల్ 1న వెలువడుతుందని మాకెన్ అన్నారు. రాబోయే తీర్పు తప్పకుండా మాకు ఊరటనిస్తుందని ఆశిస్తున్నట్లు కూడా పేర్కొన్నారు. ఐటీ నోటీసులు వెలువడిన తరువాత కాంగ్రెస్ నేత జైరాం రమేష్ మాట్లాడుతూ.. ఐటీ నోటీసులు మా స్ఫూర్తిని దెబ్బతీయలేవని స్పష్టం చేశారు. ఇలాంటి దాడులు తమ పార్టీకి భయపెట్టవని అన్నారు. నిజం కోసం మేము ఎప్పుడూ పోరాడుతూ ఉంటామని వెల్లడించారు.

జర్నలిస్ట్ వార్త
RNI NO :Title-Code :-TELTEL02102
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...
శనివారం 30 మార్చి 2024

# కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా వాళ్లను మళ్లీ పార్టీలో చేర్చుకోం

-మొదటి పేజి తరువాయి

చెప్పారు. వాళ్లకు తప్పకుండా బుద్ధి చెప్తామని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చేవేళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. మహేందర్‌రెడ్డికి పదవి ఇచ్చినా పార్టీ మారాడని మండిపడ్డారు. ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు అంటూ ధ్వజమెత్తారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 4 స్థానాల్లో గెలిచాం. పరిగిలో స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యాం. వికారాబాద్‌లో కూడా ఏం జరిగిందో తెలియదు కానీ స్వల్ప తేడాతో ఓడిపోయాం. తాండూరులో గెలుపు ఏకపక్షంగా ఉంటుందనుకున్నా. ఎందుకంటే మహేందర్ రెడ్డిని బిజీగా పెట్టాం. పోటీ లేదు. ఎదురు లేదనుకున్నాం.. ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు అని పెద్దలు చెబుతారు. మంత్రిని చేశాం.. ఇక లొల్లి పెట్టడు అనుకున్నాం. మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్ రెడ్డికి సహకరిస్తాడుఅనుకున్నాం. కానీ పట్నం మహేందర్ రెడ్డి, ఆయన భార్య సునీత ఆ రెండు నియోజకవర్గాల్లో అడ్డా పెట్టి, పార్టీలోనే ఉండుకుంటూ వెన్నుపోటు పొడిచి మన నాయకులను ఓడగొట్టారు. మెతుకు ఆనంద్, రోహిత్ రెడ్డి ఓటమికి మన వాళ్లే కారణం అనేది అక్షర సత్యం.



2019 లో కొండ విశ్వేశ్వర్ రెడ్డి పార్టీ మారాడు, ఓడిస్తాం అని చెప్పి ఓడించాం. అన్ని మంచి మాటలు చెప్పి, కేసీఆర్ కూతురు అరెస్ట్ అయిన సమయంలో ఇలాంటి నేతలు పార్టీ మారుతున్నారు. ఇలాంటి వాళ్ళని జనం క్షమించరు, వాళ్ళని పార్టీ లోకి తీసుకునే ప్రసక్తే లేదు. మళ్ళీ పార్టీ అధికారంలోకి వచ్చాక మహేందర్ రెడ్డి, రంజిత్ రెడ్డి వస్తామంటే కేసీఆర్ కాళ్ళు పట్టుకున్న పార్టీలోకి రానివ్వం. చేవెళ్ల లో నిలబడ్డది కాసాని జ్ఞానేశ్వర్ కాదు కేసీఆర్. కేసీఆర్ కోసం మనం పనిచేయాలి. పార్టీ మారుతున్న నేతలు వెళ్ళేటప్పుడు ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారు. పట్టించుకోవద్దు

పరిగి, చేవెళ్ల బీఆర్ఎస్ సభలో నా కంటే ఎక్కువగా రంజిత్ రెడ్డి, మహేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీని తిట్టారు. పరిగిలో నాలుగైదు వేల మంది మీటింగ్‌లో ఉన్నారు. కాంగ్రెస్‌లోకి పోతున్నట్లు నా మీద పుకార్లు వస్తున్నాయి. నా ఒక్కని మీద వస్తలేవు.. రంజిత్ రెడడి మీద కూడా వస్తున్నాయి అని మహేందర్ రెడ్డి అన్నారు. ఇక ఇద్దరు లొల్లి పెట్టుకున్నారు. ఆస్కార్ అవార్డు కంటే ఎక్కువగా యాక్టింగ్ చేశారు. అద్భుతమైన స్పీచ్‌లు ఇచ్చారు. నేను ఇద్దర్నీ పిచ్చిగా నమ్మాను. చూస్తే 15 రోజుల తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. వచ్చి కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా మళ్లీ చేర్చుకోం' అని కేటీఆర్ తెలిపారు.

కాగా లోక్‌సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌కు భారీ షాక్‌లు తగులుతున్నాయి. జంపింగ్ జపాంగుల పర్వం జోరందుకుంది. బీఆర్ఎస్ నేతలంతా ఒక్కొకరుగా వరుస పెట్టి పార్టీని వీడుతున్నారు. ప్పటికే చాలా మంది నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. సిట్టింగులు సైతం పార్టీ మారారు. ఇప్పటికే తాటికొండ రాజయ్య, పట్నం మహేందర్ రెడ్డి, విఠల్ రెడ్డి, కోనేరు కోనప్ప, ఎంపీ రంజిత్ రెడ్డి, దానం నాగేందర్, డిప్యూటీ మేయర్ శ్రీలతా రెడ్డి వంటి కొందరు నేతలు కాంగ్రెస్‌లో చేరగా.. మరికొన్ని రోజుల్లో మేయర్ విజయలక్ష్మి, కేకే, కడియం శ్రీహరి, కావ్య, గడ్డం అరవింద్, ఇంద్రకరణ్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. వరుస నిష్క్రమణలతో గులాబీ దళంలో కలవరం మొదలైంది.

# ఆర్థిక పరిస్థితి బాలేదు, కొంచెం టైం పట్టుద్ది

-మొదటి పేజి తరువాయి

ప్రాజెక్టు కట్టి సర్వనాశనం చేశారని మండిపడ్డారు. . బీసాఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుంటే కేసీఆర్ మైండ్ బ్లాక్ అయి ఏదేదో మాట్లాడుతున్నారని కోమటిరెడ్డి దుయ్యబట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ లేదని, అందుకే టికెట్ ఇచ్చినా వద్దు అని ప్రకటిస్తున్నారని అన్నారు. 'మేము గేట్లు తెరుచుడు కాదు...గేట్లు తెరవకముందే కాంగ్రెస్‌లోకి తోసుకుని వస్తున్నారు. మా గేట్లు పలగొట్టి పార్టీలో జాయిన్ అవుతున్నారు' అని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో ఒక్కరూ మిగిలరని పేర్కొన్నారు.



### బీజేపీ నుంచి రాకుంటే ఆపుకుంటే చాలు

ఉద్యమాల పోరాట గడ్డ తెలంగాణ గడ్డ. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక లెక్క తెలంగాణ ప్రభుత్వాన్ని పడకొడితే ఊరుకోం. మా ప్రభుత్వాన్ని పడగొట్టుడు తరువాత బీజేపీకి ఉన్న 8మంది ఎమ్మెల్యేలు మా దగ్గరకు రాకుండా ఆపుకుంటే చాలు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ ఒక్కటే. కేసీఆర్ ప్రభుత్వంలో %=% అండ్ %ణ% మినిస్టర్ గణపతి రెడ్డి మాత్రమే...ప్రశాంత్ రెడ్డి కాదు. ప్రశాంత్ రెడ్డి మాత్రమే కాదు కేటీఆర్, హరీష్ రావు, కేసీఆర్‌దే నడిచింది. రేవంత్‌కు తెలియక నలుగురే రావులు ఉన్నారు అనుకున్నారు

### కాంగ్రెస్ వర్సెస్ బీజేపీకి మాత్రమే పోటీ

అవినీతి చూస్తుంటే రావులందరూ ఒకే దగ్గర జమైనారు. ప్రగతి భవన్‌ను జైలులాగా మార్చి రావులందరిని వేయాల్సి వచ్చేలా ఉంది. ఒక్కరిద్దరే అనుకున్నాం కానీ తవ్వేకొద్దీ రావులందరూ బయటకు వస్తున్నారు. కేసీఆర్ అవితిని అంతా తీయాలంటే మాకు 20 ఏళ్లు పడేటట్లు ఉంది. పార్లమెంట్‌లో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీకి మాత్రమే పోటీ. మా అన్నదమ్ముల మధ్య ఎలాంటి విభేదాలు లేవు. భగవంతుడు కూడా మమ్ములను విడదియ్యలేరు. చిన్న చిన్న మనస్పర్థలు ప్రతీ కుటుంబంలో ఉంటాయి. రాజగోపాల్ రెడ్డి కానీ, నేను టికెట్ అడుగలేదు. మా పెద్దన్న కొడుకు మాకు చెప్పకుండా ధరకాస్తు ఇచ్చారు. తెలిశాక వద్దు అన్నాను.

### వైఎస్సార్ ప్లానింగ్ వల్లే హైదరాబాద్ అభివృద్ధి

వైఎస్ఆర్ ప్లానింగ్ వల్లే హైదరాబాద్ అభివృద్ధి వేగంగా జరిగింది. హాలీవుడ్ లాంటి స్టూడియో పెట్టీ టూరిజం పెంచాలని చూస్తున్నాం. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాలేదు. రుణమాఫీ, పెన్షన్లు, లాంటి స్కీమ్స్‌కు కొంత సమయం పడుతుంది. ఎలాగోలా నెట్టుకొస్తాం అనుకున్నాం. కానీ కేసీఆర్ అన్ని శాఖల్లో వేల కోట్ల బకాయిలు పెట్టీ పోయారు. రాష్ట్రం నిధులన్నీ సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌లో పెట్టారు. విచారణ చేసి ఆ మూడు సెగ్మెంట్ల నిధుల ఖర్చుపై శ్వేత పత్రం విడుదల చేస్తాం.

కడియం శ్రీహరి అనే వ్యక్తి ఒక సిస్టమేటిక్‌గా ఉంటారు. కడియం శ్రీహరి కూతురు అలా చెప్పింది అంటే అర్థం చేసుకోవాలి. కాంగ్రెస్ 12 సీట్లు రావడం పక్క. మా నల్గొండ, భువనగిరి సీట్లలో భారీ మెజారిటీ వస్తది. బీజేపీకి నాలుగు సీట్లు అనుకుంటున్నా. అక్కడ మేము దృష్టి పెట్టాం. దానం నాగేందర్ ఎమ్మెల్యేకు రాజీనామ చేయకుండా ఎంపికి పోటీ కష్టమే అనుకుంటా. ఒక పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి.. ఇంకో పార్టీలో ఎంపిగా పోటీ అంటే లీగల్ సమస్యలు వస్తాయి అని నా అభిప్రాయం. సినిమాలు తీసి ప్రజలను రెచ్చకొట్టడం కాదు. పార్టీ పిరాయింపులు అనేది మోదీ, కేసీఆర్ అలవాటు చేసినవనే. బ్లాక్ మనీ అన్నారు ఏమైంది? అదానీ అంబానీ నంబర్ వన్ టు ఎలా అయ్యారు? కిషన్ రెడ్డి తెలంగాణకు ఎం చేశారు? కిషన్ రెడ్డి పుణ్యమా అని కాంగ్రెస్‌కు మంచి జరిగింది. మేము 12అనుకున్నాం కానీ 14 సీట్లు కిషన్ రెడ్డి వల్ల వస్తాయి. కిషన్ రెడ్డి స్థానంలో నేను ఉంటే మూసీ అభివృద్ధి, హైదరాబాద్‌లో సైతం 30, 40వేల పనులు చేసే వాడిని' అని తెలిపారు.

# చర్లపల్లిలో చిప్పకూడు తినాల్సిందే..

-మొదటి పేజి తరువాయి

కేటీఆర్ అంటున్నారని.. మంది సంసారాల్లో వేలు పెట్టి చూడాల్సిన అవసరం కేటీఆర్‌కు ఎందుకు వచ్చిందన్నారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరుగుతోందని తెలిపారు.



### వందరోజుల పాలనపై..

తెలంగాణలో కాంగ్రెస్ వందరోజుల పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాము అమలు చేసిన పథకాలకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయని చెప్పారు. ఢిల్లీలో ఇతర రాష్ట్రాల నేతలను కలిసినప్పుడు తెలంగాణ గురించి చర్చించుకుంటున్నారన్నారు. వంద రోజులపాటు పూర్తిగా అభివృద్ధిపైనే దృష్టి సారించామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని తెలిపారు. మొదటి నెల 4వ తేదీన, రెండో నెల ఒకటో తేదీన జీతాలు ఇచ్చామన్నారు. ప్రజా సమస్యలపై వచ్చిన వారందరినీ కలిసి వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో తన ఇంటికి వచ్చి కలుస్తున్న ప్రజల సమస్యలు విని.. పరిష్కరిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఓట్లు వేసిన ప్రజలను బయట పెట్టిందని ఆరోపించారు.

గద్వాల, అలంపూర్ ప్రాంతాల్లోని బోయల సమస్యలు తనకు తెలుసునన్నారు. వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కానీ మీరు వారిని... వీరిని చూడవద్దని... పూర్తిగా కాంగ్రెస్ వైపు ఉండాలని కోరారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కొంతమంది అటు... కొంతమంది ఇటు ఉన్నారని... కానీ ఇప్పుడు ప్రభుత్వం వచ్చింది కాబట్టి కాంగ్రెస్ వైపు నిలబడాలని కోరారు. 100 రోజుల్లో ఢిల్లీలో చర్చించుకునే విధంగా సుపరిపాలన అందించామన్నారు. ఈరోజు సచివాలయానికి వెళ్లి సమస్యలు నేరుగా చెప్పుకునే పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమన్నారు. లోక్ సభ ఎన్నికల్లో మహబూబ్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. తనను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని విమర్శించారు. మహబూబ్ నగర్‌కు బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ఏం చేశారు? అని నిలదీశారు. గద్వాల కాంగ్రెస్ గెలిచే సీటు అని ధీమా వ్యక్తం చేశారు. గద్వాల కోటను కాపాడింది బోయలేనని.. ఇప్పుడు వారు కాంగ్రెస్‌కు అండగా నిలబడాలన్నారు. ఓటు చాలా విలువైనదని.. కాబట్టి అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అందుకే తాను ఢిల్లీ నుంచి వచ్చి బిజీ షెడ్యూల్‌లో కూడా ఓటు వేశానన్నారు. మోదీ పదేళ్లుగా ప్రధానిగా ఉన్నారని... డీకే అరుణ గతంలోనూ ఎంపీగా పోటీ చేసిందని కానీ ఇక్కడ చేసిన అభివృద్ధి ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు.

### కాంగ్రెస్‌పై కుట్ర..

మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెస్‌ను ఓడించి రేవంత్ రెడ్డిని బలహీనపర్చే కుట్ర జరుగుతోందని రేవంత్ ఆరోపించారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కయ్యాయన్నారు. పదేళ్లుగా మోదీ ప్రధానిగా ఉండి మహబూబ్ నగర్‌కు ఏం చేశారని ప్రశ్నించారు. ఏం ముఖం పెట్టుకుని మహబూబ్ నగర్ లో బీజేపీ నేతలు ఓట్లు అడుగుతున్నారన్నారు. మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వాల్మీకి బోయల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్నికల తర్వాత ప్రభుత్వంలో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# మళ్లీ బీఆర్ఎస్‌లోకి తాటికొండ రాజయ్య.. కడియంకు చెక్ పెట్టేందుకు!

లోక్‌సభ ఎన్నికల ముంగిట తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఎన్నికల వేళ రాజకీయ వలస పక్షులు పార్టీలు మారుతున్నాయి. సీట్ల కోసం, అధికారం కోసం నేతలు అటు నుంచి ఇటు.. ఇటు నుంచి అటు దూకేస్తున్నారు. కండువాలు మార్చేందుకు కాఫీ తాగినంత టైం కూడా తీసుకోవడం లేదు. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి జంపింగ్ జపాంగుల పర్వం జోరందుకుంది తాజాగా వరంగల్‌కు బీఆర్ఎస్‌కు చెందిన ఓ కీలక నేత పార్టీని వీడితే మరో ముఖ్య నేత మరోసారి చేరేందుకు సిద్ధమయ్యారు. అసెంబ్లీ టికెట్ దక్కపోవడంతో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీకి చేసిన రాజీనామాను ఉపసంహరించుకోబోతున్నట్లుగా సమాచారం. ఇప్పటికే రాజయ్యతో హైదరాబాద్ నుంచి బీఆర్ఎస్ నేతలు టచ్‌లోకి వెళ్లారు. శనివారం సాయంత్రం రాజయ్య నేరుగా కేసీఆర్‌తో భేటీ కానున్నారు. ఒకవేళ కడియం శ్రీహరి వరంగల్ నుంచి ఎంపీగా పోటీ చేస్తే.. ఆయన మీద పోటీగా రాజయ్యను బరిలోకి దింపేందుకు బీఆర్ఎస్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అయితే పార్టీలో చేరికపై తన కార్యకర్తలతో చర్చించి చెబుతానని రాజయ్య చెప్పినట్లు సమాచారం. కాగా గత అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ పార్టీకి రాజయ్య రాజీనామా చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నించారు. కానీ కాంగ్రెస్‌లో చేరలేదు. మరోవైపు ఆయన రాజీనామాను కూడా కేసీఆర్ ఆమోదించలేదు. మరోవైపు అనూహ్యంగా వరంగల్ ఎంపీ స్థానం నుంచి తప్పుకుంటున్నట్లు కడియం కావ్య ప్రకటించారు. తండ్రితో కలిసి ఆమె కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ తాజా నేపథ్యంలో తిరిగి రాజయ్య పేరు తెరపైకి వచ్చింది. తన ప్రత్యర్థి ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరనుండటంతో మళ్లీ సొంతగూటికి వచ్చేందుకు రాజయ్య సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇటు వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా తాడికొండ రాజయ్యను ఎంపిక చేస్తారన్న ప్రచారం జరుగుతుంది.

# సోషల్ మీడియా ఉందని ఇష్టం వచ్చినట్టు ప్రచారం...

## నాకు మంత్రి పదవి రిజర్వ్ చేశారట!

**చివరి శ్వాస వరకు కేసీఆర్ వెంటే ఉంటామన్న సబితా ఇంద్రారెడ్డి**

**తోటి ఎమ్మెల్యేలు చేవెళ్ల చెల్లెమ్మ అన్నప్పుడల్లా తన మనసు పులకించిపోతోందన్న ఎమ్మెల్యే**

**చేవెళ్ల నుంచి పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని పిలుపు**



సోషల్ మీడియా ఫ్రీగా ఉంది కాబట్టి ఇష్టంవచ్చినట్లుగా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని... జిల్లాలో తన కోసం ఓ మంత్రి పదవిని రిజర్వ్ చేసి పెట్టినట్లు పుకార్లు సృష్టిస్తున్నారని మాజీ మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ... చివరి శ్వాస వరకు తాము కేసీఆర్ వెంటే ఉంటామని స్పష్టం చేశారు. తోటి ఎమ్మెల్యేలు చేవెళ్ల చెల్లెమ్మ అన్నప్పుడల్లా తన మనసు పులకించిపోతుందన్నారు. చేవెళ్ల నుంచి పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని చెప్పారు. పరుగెత్తుకొచ్చి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కేసులకు భయపడేది లేదని... మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో చిన్న బ్రేక్ వచ్చిందని... ఇంతమాత్రాన వెనక్కి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. గతంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఎవరో తెలియకపోయినా మనం గెలిపించామని... ఈసారి మనతో మమేకమయ్యే కాసానిని గెలిపించుకుందామన్నారు. పార్లమెంట్‌లో బడుగుల గొంతు వినిపించాలంటే కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.

# కాంగ్రెస్‌లోకి కడియం?

-మొదటి పేజి తరువాయి



ఉన్నారు. దాదాపు అరగంటకు పైగా కడియం నివాసంలో వీళ్లంతా సమావేశం అయ్యారు. అనంతరం బయటకు వచ్చి మీడియాతో మాట్లాడారు. కడియం శ్రీహరి, కావ్యలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించాం.. వీళ్లు అధికారికంగా మా పార్టీలోకి చేరతారు అని ప్రకటించారు దీపాదాస్ మున్షీ. అలాగే.. ఏఐసీసీ ప్రతినిధిగా దీపాదాస్ తమను కలిశారని కడియం చెప్పారు. ఏఐసీసీ, పీసీసీ నన్ను కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించారు. నేను కాంగ్రెస్ లో ఇంకా చేరలేదు. నేను బీఆర్ఎస్ పార్టీ వీడడానికి చాలా కారణాలు ఉన్నాయి. వరంగల్ ఎంపీ అభ్యర్థి ఎవరనేది కూడా ఇంకా డిసైడ్ కాలేదు. అనుచరులు, అభిమానులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటా అని ఏఐసీసీ ప్రతినిధికి చెప్పా అని కడియం మీడియాతో అన్నారు.

### కావ్య పేరు దాదాపు ఖరారు

ఇదిలా ఉంటే.. కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖాయమైంది. ఈ క్రమంలోనే.. వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ సీటును కావ్య వద్దని చెబుతూ.. కేసీఆర్‌కు లేఖ రాసింది. మరోవైపు కడియం ఫ్యామిలీ కాంగ్రెస్‌లో చేరతుందనే ప్రచారం తెర మీదకు రాగానే.. వరంగల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ తరఫున కడియం శ్రీహరి పోటీ చేస్తారని అంతా భావించారు. అయితే ఆ సీటును కావ్యకే కాంగ్రెస్ పార్టీ కేటాయించనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌లో వీళ్లు చేరిన వెంటనే.. అభ్యర్థుల జాబితా ద్వారా కావ్య పేరును అధికారికంగా ప్రకటిస్తారని సమాచారం.

### రేవంత్‌తో కేకే భేటీ

ఇదిలా ఉంటే.. కాంగ్రెస్‌లో చేరతానని అధికారికంగా గురువారం ప్రకటించిన సీనియర్ నేత కేకే.. ఈ ఉదయం పీసీసీ చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లారు. కాంగ్రెస్‌లో చేరికపై అరగంట పాటు వీళ్లిద్దరూ చర్చించినట్లు తెలుస్తోంది. కుదిరితే రేపు.. లేకుంటే ఏప్రిల్ 6వ తేదీన కేకే కాంగ్రెస్ గూటికి చేరతారని ఆయన అనుచరులు చెబుతున్నారు.

# దానంకు బిగ్ షాక్..

## సికింద్రాబాద్ సీటు మరొకరికి

**హైదరాబాద్:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు షాకిచ్చే యోచనలో ఏఐసీసీ ఉన్నట్లు తెలుస్తోంది. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ఇప్పటికే ఆయన పేరును ఆ పార్టీ ప్రకటించింది. అయితే ఆయన తీరుతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. ఇప్పుడు ఆ టికెట్ మరొకరికి ఇచ్చే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తేనే.. ఎంపీ టికెట్ ఉంటుందని దానంకు ఏఐసీసీ ఇదివరకే స్పష్టం చేసింది. దీంతో మూడో జాబితాలో దానం నాగేందర్ పేరును అధికారికంగా ప్రకటించింది కాంగ్రెస్. అయితే ముందు ఓకే చెప్పి తర్వాత ఆయన తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయలేదు. ఈలోపు ఆయన ఎన్నికపై హైకోర్టులో పిటిషన్లు దాఖలు అవుతున్నాయి. కోర్టు సైతం ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఇదంతా పరిగణనలోకి తీసుకున్న ఏఐసీసీ దానంను తప్పించి.. ఆ స్థానంలో మరో అభ్యర్థిని నిలపాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేరు తెర మీదకు వచ్చింది. ఆయన పేరును ఏఐసీసీ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఒకట్రెండు రోజుల్లో అధిష్టానం నిర్ణయం ఏంటన్నదానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# తెలంగాణలో 18 జిల్లాలు రద్దు?

-మొదటి పేజి తరువాయి

జిల్లాలు రద్దు చేస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో తాజగా ఓ ఆంగ్ల పత్రికలో జిల్లాల పునర్విభజనపై కథనం ప్రచురితమైంది. 18 జిల్లాలను రద్దు చేస్తారని అందులో పేర్కొంది. తెలంగాణలో రద్దు కాబోయే జిల్లాలు పరిశీలిస్తే ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల, సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, కామారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, నారాయణపేట, గద్వాల్, వనపర్తి, జనగాం, సూర్యాపేట, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం. దీనిపై కాంగ్రెస్ నాయకుడు స్పందించారు. లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధి కోసమే ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలను కుదించి 17 లోక్ సభ నియోజకవర్గాలను నూతన జిల్లాలుగా ప్రకటించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కొత్త జిల్లాలు ఏర్పడి 8 ఏళ్లు కావస్తోంది. కొత్త జిల్లాలు కుదురుకుంటున్నాయి. కలెక్టరేట్ల నిర్మాణం పూర్తయింది. ఈ సమయంలో కుదింపు వార్త తెలంగాణ ప్రజలను ఆందోళనకు, అయోమయానికి గురిచేస్తోంది. ప్రభుత్వ ఆలోచనను చాలా మంది వ్యతిరేకిస్తున్నారు. ఏపీలో జగన్ సర్కార్ రాజధాని విషయంలో తీసుకున్న నిర్ణయంలా ఉందంటున్నారు. తుగ్లక్ నిర్ణయాలు తీసుకోవద్దని సూచిస్తున్నారు. జిల్లాలను కుదిస్తే ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

కుదిస్తే జరిగే పరిణామాలు.. రద్దు చేయబోయే జిల్లాల్లో వ్యవసాయ భూముల ధరలు పడిపోయి రైతులకు తీవ్ర నష్టం. రియల్ ఎస్టేట్ కూడా ఢమాల్. జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతుల రద్దు, మళ్లీ భారీ బదిలీలు. ప్రభుత్వ యంత్రాంగం అస్తవ్యస్తం. విద్యార్థుల పాఠ్యాంశాలు, కేంద్ర, రాష్ట్ర శాఖల పునర్వ్యవస్థీకరణ చేయాలి, ఉన్న మ్యాప్‌లన్నీ తిరగరాయాలి పోటీ పరీక్షల సిలబస్ మార్చాలి. జోనల్ విధానం మార్చాలి. రెండేళ్ల పాటు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం వీలు కాదు. ఇప్పుడున్న జిల్లా సమీకృత కలెక్టరేట్లు, ఎస్పీ భవనాలు ఇతర జిల్లా కేంద్ర ఆఫీస్ నిర్మాణాలు నిరుపయోగమవుతాయి. పార్లమెంటు ఎన్నికల సమయంలో రేవంత్ సర్కార్ వివాదాస్పద నిర్ణయం తీసుకుంటే.. దాని ప్రభావం ఎన్నికలపై కచ్చితంగా ఉంటుంది. ప్రజలు కాంగ్రెస్‌కు షాక్ ఇవ్వడం ఖాయం.

# పారిశ్రామిక వేత్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది

## కె.వి.ఆర్ స్టీల్ ఇండస్ట్రీ ప్రారంభించిన నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి







**సూర్యాపేట మార్చి29(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రములో పారిశ్రామిక వేత్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, వారికి కావలసిన వసతులు కల్పించి, మెరుగైన విద్యుత్ సరఫరా చేసి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట రూరల్ మండలం గాంధినగర్ నందు యువ పారిశ్రామిక వేత్త కంకణాల వెంకట పద్మజ నెలకొల్పిన కెవిఆర్ స్టీల్ ఇండస్ట్రీ ని మాజీ మంత్రి, నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా లో పరిశ్రమల స్థాపనకు యువ పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని అన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కె.వి. రామారావు సంస్మరణార్ధం ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి సరఫరా పథకాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఆర్. స్టీల్ ఇండస్ట్రీ ఎం.డి కంకణాల శ్రీహర్ష, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేదలు గుడిసెలు వేసుకున్న స్థలాలకు పట్టాలిచ్చి, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి

### : గుమ్మడి నర్సయ్య ఇల్లందు మాజీ ఎమ్మెల్యే



**సూర్యాపేట మార్చి29(జర్నలిస్ట్ వార్త):** నేరేడుచర్ల పట్టణంలో పేదలు వేసుకున్న గుడిసెలకు శాశ్వత పట్టాలిచ్చి, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సీ.పీ.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్ లో నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ని తమ నివాసంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీ.పీ.ఐ(ఎం.ఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు గోకినపెల్లి వేంకటేశ్వర రావు లు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 243,244 లో నిలువ నీడలేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు అన్నారు. గత ప్రభుత్వ హాయంలో పేదలకు పట్టాలు ఇవ్వాలని అనేకమార్లు కలెక్టర్ కి, సంబంధిత అధికారులను, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డికి కలిసి వినతి పత్రాలు ఇచ్చి తెలియజేయడం జరిగింది అన్నారు. అయినా నిర్లక్ష్యం చేస్తూ గుడిసెలను తొలగించి పేదలపైన, నాయకుల పైన అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టించి, అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారన్నారు. మీ ప్రభుత్వం వస్తే పేదలకు ఇంటి స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 5 లక్షల కో రూపాయలు ఇస్తానన్న హామీ మేరకు ఎప్పటినుంచో నేరేడుచర్ల ప్రభుత్వ స్థలంలో గుడిసెలేసుకొని నివాస ఉంటున్న 250 కుటుంబాల వారికి వర్తించేలా చేసి, స్థలాలకు పట్టాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీ.పీ.ఐ.(ఎం.ఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్, పి.ఓ.డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పి.డి.ఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ హుజూర్నగర్ డివిజన్ కన్వీనర్ వాస పళ్ళయ్య, ఐ.ఎఫ్టి.యు జిల్లా అధ్యక్షులు ఎస్డి.హుస్సేన్, పి.వై.ఎల్ జిల్లా నాయకులు వాస కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర స్వామి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు



**వలిగొండ మార్చి29(జర్నలిస్ట్ వార్త)** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని దుప్పల్లి గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు కీసర్ స్వామి నిన్న సాయంత్రం మరణించినారు వలిగొండ సిపిఐ మండల సమితి వారి పార్థ దేహంపై జెండా కప్పి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ఎలగందుల అంజయ్య మాట్లాడుతూ స్వామి చిన్ననాటి నుండి పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ చివరి వరకు ఎర్రజెండా పార్టీని వదిలిపెట్టకుండా నిస్వార్థమైన జీవితాన్ని గడిపి ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమైన విషయం ఈ దుప్పల్లి గ్రామంలో ఎంతోమంది కమ్యూనిస్టు పార్టీ పోరాటకు పట్టిన కలిగిన వ్యక్తులు ఈ గ్రామంలో ఉన్నారు నేటి యువతరం కూడా వారి ఆదర్శాలను తీసుకుని యువత చైతన్య మార్గంలో నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్, నరిగే యాదయ్య, కట్ల యాదగిరి, యాస జనార్దన్ రెడ్డి, సుద్దాల సాయికుమార్, కవేటి సుధాకర్, సలిగంజి కృష్ణ కుమార్, పలుసం సోమల్లు, నోముల నర్శయ్య, కన్నబోయిన పృథ్వీరాజ్, ఎర్ర కిరణ్, మామిడికాయల నరేష్, మునుగోటి చంద్రం, ఎర్ర నిఖిల్ అంతటి రాము, తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారుల ఫోరం మండల . జనరల్ సెక్రటరీగా కదిరేని స్వామి నియామకం



**వలిగొండ హైదరాబాద్ మార్చి29(జర్నలిస్ట్ వార్త):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జనరల్ సెక్రటరీగా కదిరేని స్వామిని నియమిస్తూ నియామక పత్రం మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్. సమక్షంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం బలోపేతానికి కృషి చేస్తానని నా నియామకం చేసినందుకు సంగిశెట్టి.క్రిష్టఫర్ మారగోని శ్రీనివాస్ గౌడ్ లకు. కృతజ్ఞత తెలిపారు

# వేములపల్లి ఎస్ఐ దాచేపల్లి విజయ్ కుమార్ కు ఘనంగా సన్మానం

### శ్రీ శ్రీ శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల అశోక కుమారి వెంకటేశ్వర్లు



**వేములపల్లి, మార్చి29(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ జాతర మహోత్సవాలు ఈనెల 23 నుండి 26 వరకు జరిగిన జాతర కు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. చివరి రోజు రాత్రి సాంస్కృతిక కార్యకలాపాలను ఎన్నడూ లేని విధంగా జబర్దస్త్ బృందంతో కల్చరల్ ప్రోగ్రామ్ నిర్వహించారు. నాలుగు రోజులు జరిగిన జాతర ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఆటంకం జరగకుండా భారీ బందోబస్తు తో జాతరను విజయవంతానికి కృషి చేసిన వేములపల్లి మండల ఎస్సై డి.విజయ్ కుమార్ ను అమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఘనంగా శాలువాతో సన్మానం సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్ సింగ్, హోంగార్డ్ లక్ష్మీనారాయణ, స్టేషన్ సిబ్బంది, మండల యువ నాయకులు సందీప్ నాయుడు, పత్తిపాటి.వినయ్, అవిరెండు సతీష్, పెరుమళ్ళ.జోజి, వాకిటి ఎల్లయ్య, లింగారెడ్డి, గంట కృష్ణయ్య, పెరపాక సతీష్, గంగయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు 14 రోజుల రిమాండ్

**హైదరాబాద్ మార్చి29(జర్నలిస్ట్ వార్త):** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు నాంపల్లి కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. గతంలో ఆయన హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా పని చేశారు. రిటైర్ అయ్యాక అక్కడే ఓఎస్డీగా సుదీర్ఘకాలం పని చేశారు. ఎస్ఐబీలో పని చేసిన సమయంలో సస్పెండైన డీఎస్పీ ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఇచ్చిన సమాచారం ఆధారంగా క్షేత్రస్థాయిలో రాధాకిషన్ రావు బృందం అనధికారిక ఆపరేషన్లు చేపట్టిందనే ఆరోపణలు ఉన్నాయి. గురువారం ఉదయం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆయనను దర్యాప్తు బృందం విచారించింది. ఈరోజు సాయంత్రం గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి న్యాయమూర్తి నివాసంలో ప్రవేశపెట్టారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు



పాలకుర్తి, మార్చి29(జర్నలిస్ట్ వార్త): కొడకండ్ల మండలం రామవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో రైతు కమిటీ సభ్యులు గిరగాని శ్రీనివాస్ మాజీ, వార్డు మెంబర్లు, రామవరం రెడ్డి సంఘం అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేసే హామీలను వివరించాలని కోరారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ తనయున్ని ప్రధాని చేయాలని, కాంగ్రెస్ పార్టీకి అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కొడకండ్ల మండలం అధ్యక్షులు సురేష్ నాయక్, కొడకండ్ల పార్టీ ఇంచార్జ్ ప్రసాద్ రెడ్డి, రామవరం గ్రామం నక్క సారయ్య, ప్రధాన కార్యదర్శి బాల్నే మహేందర్, సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు గుడ్ బై - కాంగ్రెస్ పార్టీలోకి జంప్



**వర్ధన్నపేట, మార్చి29(జర్నలిస్ట్ వార్త):** ఐనవోలు మండలానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల వారు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు మధుమతి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి కండువా కప్పి వర్ధన్నపేట ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక మంది కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. పార్టీలో చేరిన వారు వర్ధన్నపేట నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంటర్‌టైన్‌మెంట్‌తో 'ఫ్యామిలీ స్టార్'



విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ జంటగా పరశురామ్ దర్శకత్వంలో దిల్ రాజు నిర్మిస్తున్న చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. ఈ మూవీ ట్రైలర్‌ను గురువారం విడుదల చేశారు.హీరోయిజంతో పాటు లవ్, కామెడీ, యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్ లాంటి అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కట్ చేసిన ఈ ట్రైలర్ ఆకట్టుకుంది. ట్రైలర్ రిలీజ్ సందర్భంగా దర్శకుడు పరశురామ్ మాట్లాడుతూ 'ఈ సినిమాను, ఇందులోని హీరోహీరోయిన్స్ పాత్రలను ప్రతి తెలుగు కుటుంబం కొన్నేళ్ల పాటు గుర్తుంచుకుంటారు. ప్రేక్షకులకు ఐ ఫీస్ట్ లాంటి సినిమా ఇది. క్యారెక్టర్స్, విజువల్స్, మ్యూజిక్, ఎమోషన్, ఎంటర్ టైన్ మెంట్ లాంటివన్నీ మీకు నచ్చేలా ఉంటాయి' అని చెప్పాడు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ 'విజయ్ పాత్రలో క్లాస్, మాస్, యూత్‌కు నచ్చే ఎంటర్‌టైన్మెంట్, ఎమోషన్ ఉండేలా పరశురామ్ రాశాడు. చూస్తున్నంతసేపు నవ్వుతూ ఉంటారు. 21 ఏళ్ల క్రితం ఏప్రిల్ 5న విడుదలైన 'దిల్' సినిమాతో నేను నిర్మాతను అయ్యా. ఇప్పుడు అదే రోజున 'ఫ్యామిలీ స్టార్' వస్తోంది. ఫుల్‌గా ఎంటర్‌టైన్ చేస్తుంది. యూనివర్సల్‌గా అందరికీ నచ్చే కథ గల సూపర్ హిట్ సినిమాతో థియేటర్స్‌కి వస్తున్నాం' అన్నారు.

# ఇంట్రెస్టింగ్‌గా 'శ్రీరంగనీతులు' ట్రైలర్

టాలీవుడ్ యువ నటులు సుహాస్, కార్తీక్‌రత్నం, రుహానిశర్మ, విరాజ్ అశ్విన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం శ్రీరంగనీతులు  ఈ సినిమాకు ప్రవీణ్‌కుమార్ వీఎస్ఎస్ దర్శకత్వం వహిస్తుండగా.. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా.. మంచి స్పందన లభించింది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. యువతరం భావోద్వేగాలతో, సినిమాలోని పాత్రలతో తమను తాము ఐడెంటిఫై చేసుకునే కథలతో, సహజంగా సాగే మాటలు, మనసుకు హత్తుకునే సన్నివేశాలతో వచ్చే సినిమాలు చాలా అరుదుగా వుంటాయి. సరిగ్గా అలాంటి సినిమానే ఈ చిత్రం అని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇక త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటిస్తాం అని చిత్రయూనిట్ తెలిపింది. ఈ చిత్రానికి డీఓపీ: టీజో టామీ, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, అజయ్ అరసాడ, ఎడిటింగ్: శశాంక్ ఉప్పటూరి.




# మళ్లీ హిట్ కొట్టిన టిల్లన్న..



సిద్ధు జొన్నలగడ్డని రాత్రికి రాత్రి స్టార్‌బోయ్‌ని చేసిన సినిమా 'డీజే టిల్లు'. ఏ అంచనాలు లేకుండా విడుదలైన ఆ సినిమా ఆ ఏడాది విడుదలైన భారీ విజయాల్లో ఒకటిగా నిలిచింది. 'డీజే టిల్లు' కేరక్టరైజేషన్‌కి యువతరంలో ఫాన్స్ కూడా ఉన్నారు. ఇప్పుడు మళ్లీ అదే పాత్రతో సిద్ధు వస్తున్నాడనగానే 'టిల్లు స్కేర్'పై అంచనాలు ఆకాశాన్ని అంటాయి. దానికి తోడు ఇందులో కథానాయిక అనుపమ పరమేశ్వరన్. దాంతో ఈ సినిమాకోసం యూత్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూసింది. ప్రమోషన్‌లో భాగం విడుదలైన ట్రైలర్లకు, టీజర్లకు, ఇన్‌స్టా గ్లింప్స్ కూడా విపరీతంగా వైరల్ అయ్యాయి. మరి ఇన్ని అంచనాల మధ్య విడుదలైన 'టిల్లు స్కేర్' పేరుకు తగ్గట్టు డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌ని ఇచ్చాడా? లేక అంచనాలు తప్పాడా? ఈ ప్రశ్నలకు సమాధానం కావాలంటే ముందు కథలోకి వెళ్లాలి.

**కథ :** రాధికతో పంచాయితీ ముగిశాక, వచ్చిన డబ్బుతో ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రారంభించి రిచ్‌గా బతికేస్తుంటాడు టిల్లు. టిల్లు మేనేజ్‌మెంట్ పార్టీ అంటే జనాల్లో పిచ్చ క్రేజ్. ఓ రోజు టిల్లుకు పబ్‌లో లిల్లీ(అనుపమ పరమేశ్వరన్) తారసపడుతుంది. ఆమె అందానికి తొలి చూపులోనే ఫ్లాటైపోతాడు టిల్లు. ఆమెకు కూడా టిల్లులోని హ్యూమర్, యాటిట్యూడ్ నచ్చి అతనితో పెదవి కలుపుతుంది. ఆ రాత్రి ఇద్దరూ ఒకటవుతారు. తెల్లారితే లిల్లీ కనిపించదు. అక్కడే తను వదిలివెళ్లిన లెటర్ కనిపిస్తుంది. ఆ లెటర్ చదివి, లిల్లీ కోసం వెతకడం మొదలుపెడతాడు టిల్లు. రోజూ ఆమె ధ్యానంలోనే ఉంటూ ఉంటాడు. నెల రోజుల తర్వాత ఓ హాస్పిటల్‌లో లిల్లీ కనిపిస్తుంది. తాను ప్రెగ్నెంట్ అని చెబుతుంది. టిల్లు పెళ్లి చేసుకుంటానని ఇంటికి తీసుకొస్తాడు. ఇలా ఆనందంగా అతని జీవితం నడుస్తుంటుంది. ఆ రోజు టిల్లు పుట్టినరోజు. టిల్లుకు ఫోన్ వస్తుంది. ఫోన్లో లిల్లీ.. తన ఫ్లాట్‌కి అర్జంట్‌గా రమ్మంటుంది. తను వెళ్తాడు.. తీరా వెళ్లాక తెలుస్తుంది అది రాధిక ఫ్లాట్. రాధిక ఫ్లాట్‌లో లిల్లీకి పనేంటి? రాధికకూ లిల్లీకీ మధ్య సంబంధం ఏంటి? టిల్లూని లిల్లీ ఎందుకు కలిసింది? అసలు ఈ లిల్లీ ఎవరు? ఈ ప్రశ్నలకు సమధానమే మిగతా కథ.

**విశ్లేషణ :** 'డీజే టిల్లు' అంత పెద్ద హిట్ అవ్వడానికి కారణం కేవలం టిల్లు కేరక్టరైజేషన్. అతని డైలాగులు, తెరపై అతని ప్రవర్తన. ఆడియన్స్‌ని విపరీతంగా ఆకట్టుకున్నది ఇవే. అందుకే కథ గురించి పట్టించుకోకుండా కేవలం నవ్వుకోడానికే 'డీజే టిల్లు'కు వెళ్లారు జనం. ఇప్పుడు 'టిట్లు స్వేర్'తో మరోసారి ఆ మేజిక్ రిపీట్ చేయాలనుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ. తనే కథ, కథనం, సంభాషణలు అన్నీ తానే అయి ఈ స్క్రిప్ట్ తయారు చేసుకున్నాడు. తొలి పార్ట్‌కి ఏ మాత్రం తగ్గకుండా అద్భుతంగా నటించాడు. ఓ విధంగా మళ్లీ సక్సెస్ సాధించాడనే చెప్పాలి. ఎందుకంటే ఈ 'టిల్లు స్కేర్'లో ఎక్కడా విసుగు ఉండదు. తొలి పార్ట్‌తో పోల్చుకుంటే కాస్త ఫన్ తగ్గినా, వినోదానికి మాత్రం ఢోకా ఉండదు. యూత్‌కి కావాల్సిన అన్ని అంశాలు 'టిల్లు స్కేర్'లో ఉన్నాయి. 'డీజే టిల్లు'కు కొనసాగింపుగా ఈ సినిమా మొదలైంది. కథ, పాత్రలు అన్నీ తొలి పార్ట్‌లోవే కనిపిస్తాయి. అందులో టిల్లు సమస్యలో ఇరుక్కున్నట్టే, ఇందులోనూ సమస్యలో ఇరుక్కుంటాడు. ఓ విధంగా పాత సినిమాను మళ్లీ చూస్తున్నట్టు అనిపించినా, సిద్ధు తన నటనతో డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేశాడు. తొలిభాగంలోని రాధిక(నేహాశెట్టి) ప్రీ ట్కక్లైమాక్స్‌లో ఎంటరవ్వడంతో సినిమా నెక్ట్స్ లెవల్‌కి వెళ్లిపోయింది. అయితే ట్కక్లైమాక్స్ మాత్రం అనుకున్న స్థాయిలో లేదనే చెప్పాలి.


**నటీనటుల నటన:** తొలి భాగం మాదిరిగానే అన్నీ తానై, సినిమాను తన భుజాలపై మోశాడు సిద్ధు జొన్నలగడ్డ. అతని చెలాకీ తనానికీ, అతని హైపర్ యాక్టీవ్‌నెస్‌కీ ఎవరైనా ఫీదా అయిపోవాల్సిందే. అద్భుతమైన డైలాగ్ టైమింగ్‌తో అందరినీ అలరించాడు సిద్ధు. ఇక అనుపమ పరమేశ్వరన్ అందచందాలు ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. ఈ సినిమాలో తను చాలా హాట్‌గా కనిపించడమే కాక, పెదవి ముద్దుల విషయంలో పరిథుల్ని దాటి నటించిందనే చెప్పాలి. మిగతా నటీనటులందరూ కూడా పరిథిమేర రక్తికట్టించారు.

**సాంకేతికంగా :** ఈ సినిమాకు ప్రధాన బలం సిద్ధు జొన్నలగడ్డ సంభాషణలు. రచయితగా కూడా సత్తా చాటాడు సిద్ధు. అలాగే నవీన్ నూలి కూర్పు ఎక్కడా విసుగు లేకుండా, ల్యాగ్ లేకుండా చక్కగా కుదిరింది. రామ్ మిరియాల, శ్రీచరణ్ పాకాల, అచ్చు రాజమణి, భీమ్స్ అందించిన పాటలు సినిమా విడుదలకు ముందే విజయాన్ని సాధించి, సినిమాకు పాజిటీవ్ వైబ్ రావడానికి కారణమయ్యాయి. పాటల చిత్రీకరణ కూడా బావుంది. ఇక దర్శకుడు మల్లిక్ రామ్, తొలి పార్ట్‌కు ఏ మాత్రం తీసిపోకుండా సినిమా తెరకెక్కించడానికి ప్రయత్నించి, కొంతమేర సక్సెస్ అయ్యాడు. మొత్తంగా సినిమా బాగా హ్యాండిల్ చేశాడనే చెప్పాలి. కేవలం యువతరం కోసం రూపొందిన సినిమా ఇది. లాజిక్కులతో పనిలేకుండా కేవలం వినోదమే కోసమే సినిమాకు వెళ్లే ప్రేక్షకులకు కావల్సినంత టైంపాస్ 'టిల్లు స్వేర్'.

**ప్లస్ పాయింట్స్ :** సిద్ధు జొన్నలగడ్డ నటన, అతని సంభాషణలు, కామెడీ, అనుపమ అందచందాలు..

**మైనస్ మాయింట్స్:** పాత కథనే మళ్లీ చూస్తున్న ఫీలింగ్..

రేటింగ్: 3.25/5




## 'లైలా'గా కనిపించబోతున్న విశ్వక్‌సేన్.. మోషన్ పోస్టర్ రిలీజ్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. ఇప్పటికే గామి సినిమాతో ప్రేక్షకుల ముందుకు హిట్ అందుకున్న ఈ హీరో మే 17న 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' అంటూ రాబోతున్నాడు. అయితే ఈ కుర్ర హీరో పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా విశ్వక్ నటిస్తున్న తాజా ప్రాజెక్టులు వరుస అనౌన్స్‌మెంట్లు ఇస్తున్నాయి. ఇక విశ్వక్ నటిస్తున్న ప్రాజెక్టలలో ఒకటి విశ్వక్ సేన్12. ఈ ప్రాజెక్టను భగవంత్ కేసరి లాంటి బ్లాక్ బస్టర్ హిట్టందించిన షైన్ స్క్రీన్ నిర్మాణ సంస్థ నిర్మిస్తుండగా తాజాగా టైటిల్‌ను అనౌన్స్ చేశారు. ఈ ప్రాజెక్టకు 'లైలా' అనే టైటిల్ ని పెట్టారు. ఇక ఈ సినిమాలో తాను లేడీ గెటప్‌లో కనిపించబోతున్నట్టు ప్రకటించాడు విశ్వక్‌సేన్. కొత్త దర్శకుడు రామ్ నారాయణ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతుండగా.. ఆకాంక్ష శర్మ ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతుందని ఇన్‌సైడ్ టాక్. తనిష్క్ బాగ్చి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించగా.. రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నారు.

విశ్వక్‌సేన్ మరోవైపు రవితేజ ముళ్లపూడి (డెబ్యూ) దర్శకత్వం వహిస్తున్న విశ్వక్ సేన్ 10 లో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది.. ఫన్ రైడ్ కోసం రెడీగా ఉండండి.. అంటూ మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నాడు.

# మెకానిక్ రాకీగా విశ్వక్‌సేన్

టాలీవుడ్ హీరో విశ్వక్‌సేన్  నటిస్తున్న తాజా చిత్రాల్లో ఒకటి విశ్వక్ సేన్ 10 రవితేజ ముళ్లపూడి (డెబ్యూ) దర్శకత్వం వహిస్తున్నాడు. విశ్వక్‌సేన్ చేతిలో పానను పట్టుకొని పైకి చూపిస్తున్న స్టిల్‌తో ఇప్పటికే అప్‌డేట్ అందించారు మేకర్స్. ఇవాళ విశ్వక్‌సేన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ మూవీకి మెకానిక్ రాకీ టైటిల్‌ను ఫైనల్ చేశారు. తాజా టైటిల్ లుక్ చూస్తుంటే మాస్ కా దాస్ తనలోని ఫన్ యాంగిల్‌తో ఈ సారి బాక్సాఫీస్ గట్టిగానే దండయాత్ర చేసేందుకు రెడీ అవుతున్నట్టు అర్థమవుతోందంటున్నారు సినీ జనాలు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది..ఫన్ రైడ్ కోసం రెడీగా ఉండండి.. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తుండగా.. జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. విశ్వక్ సేన్ దీంతోపాటు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వంలో విశ్వక్ సేన్ 11వ సినిమాగా వస్తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో నటిస్తున్నాడు. ఈ ప్రాజెక్టను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. నేహా శెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. మరోవైపు రామ్ నారాయణ్ దర్శకత్వంలో చిత్రంలో నటిస్తున్నాడు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ నిర్మించనుంది.

